# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలి

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- ధన్వాడ మండలంలో ఇంటింటి ప్రచారం



కిష్టాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

ధన్వాడ, నవంబర్ 22: ముఖ్యమంత్రి కేసీ ఆర్ సారథ్యం లోని సంక్షేమ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరిం చాలని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి కోరారు. బుధ వారం మండలంలోని కిష్టాపూర్, దుడుగు తండా, బుడ్డమర్రితం డా, తోళ్లగుట్టతండాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలకు పాల్పడడమే తప్పా ఏ నాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఆసరా, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటి అనేక పథకాలు అమలు చేశారన్నారు. కాంగ్రెస్,బీజేపీ పార్టీల మోసపు మటా లు నమ్మరాదని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని వారిని నమ్మి ఓట్లేస్తే తీవ్రంగా నష్టపోతారన్నారు. కారుగుర్తుకు ఓటేసి తిరిగి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే రూ.400లకే సిలిండర్, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం సరఫరా, ఆసరా ఫించన్లు, రైతుబంధును దశలవారిగా పెంచుతారన్నారు. ఈ సందర్భంగా ధన్వాడ, కిష్టాపూర్ గ్రామాల్లో నిర్వహించిన రోడ్డుషోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విమాలా అంజియాదవ్, జిల్లా కోఅప్షన్ సభ్యుడు వాహిద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం.వెంకట్‌రెడ్డి, తీలేరు సింగిల్‌విండో చైర్మన్ రాజేందర్‌గౌడ్, ధన్వాడ సింగిల్ విండో వైస్ చైర్మన్ బాలరాజ్, ఎంపీటీసీలు సుధీర్‌కుమార్ రావు, కడపయ్య, సర్పంచ్ చిట్టెం అమరేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, పూర్యానాయక్, వెంకటేశ్వరమ్మ, లక్ష్మి, రాజవర్ధన్‌రెడ్డి, సంపత్‌కుమార్,చంద్రశేఖర్, మురళీధర్ రెడ్డి, సునీల్ రెడ్డి, సచిన్, కొండారెడ్డి, పోషన్న, బగవంత్‌రెడ్డి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరినవారితో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

### సమిష్టిగా పనిచేయాలి

నారాయణపేట, నవంబర్ 22: పార్టీలో చేరిన కొత్త, పాత నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు , కొల్లంపల్లి గ్రామానికి చెందిన 40 మంది యాదవ సంఘం నాయకులు, అభంగాపూర్ గ్రామానికి చెందిన 50 మంది, ఎక్లాస్‌పూర్‌కు చెందిన 40 మంది, ధన్వాడ మండలం తీలేర్‌కు చెందిన 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, శేర్నపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త కాలప్ప బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే గులాబీ కండువా లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ గత 9 ఏండ్లుగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.కోట్ల నిధులతో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, మరోసారి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే..

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- మక్తల్ మండలంలో విస్తృత ప్రచారం




ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, నవంబర్ 22: ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో తెలియని కాంగ్రెస్ పార్టీని నమ్మితే ప్రజలకు కష్టాలు తప్పవని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని రుద్రసముద్రం, భూత్పూర్ టేకులపల్లి, గొల్లపల్లి, జక్లేర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాగ్రామాల్లో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితో అభివృద్ధి చెందిన తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకెళ్లేందుకు ఢిల్లీ దొంగలొస్తున్నారని ప్రజలు వారితో జాగ్రత్తగా ఉండల న్నారు. రాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీలు అందిస్తామంటున్న ఆపార్టీ నాయకులకే గ్యారెంటీ లేదన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి వారికి ఓటేస్తే రైతులు, ప్రజలు కష్టాల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనం తరం అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో మరొనోన సంక్షేమ పథకాలను ప్రకటించారన్నారు. అవన్నీ అమలు కావాలంటే ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటేసి కేసీఆర్‌ను హైట్రిక్ ముఖ్యమంత్రిని చేద్దా మన్నారు. బీజేపీ జీఎస్టీ పేరుతో ప్రతి వస్తువు ధరలు పెంచి సామాన్య ప్రజలు కొనలేని స్థితిలోకి నెట్టిందన్నారు. నల్ల చట్టాలు తెచ్చి ఎంతోమంది రైతన్నలను పొట్టన పెట్టుకున్న బీజేపీని సైతం తెలంగాణ నుంచి తరిమికొట్టాలన్నారు. తెలంగాణను దోచుకుపోవాలని చూస్తున్న రెండు పార్టీలకు ప్రజలు వజ్రాయుధం లాంటి ఓటు హక్కుతో తగిన బుద్ధిచెప్పాలన్నారు. మరో సారి తనను ఆశీర్వదిస్తే మక్తల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సర్పంచులు కురుమ హనుమంతూ లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు బీమ్‌సేన్ రావు, శ్రీనివాస్‌గౌడ్, హుస్సేన్ పాషా, వెంకటప్ప కథల్, చెన్నయ్యగౌడ్, రాఘవేందర్ రెడ్డి, ఆనంద్‌శేఖర్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరేశ్వర్‌రెడ్డి, బండారి ఆనంద్, అశోక్‌గౌడ్, అంజప్ప, మహమూద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

### బీఆర్ఎస్‌లో చేరికలు

మక్తల్ మండలం భూత్పూర్, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపడ్తున్న అభివృద్ధిలో తాము పాలుపంచుకుందామనే లక్ష్యంతోనే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు.

### మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మక్తల్ పట్టణం లో మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నిర్వహించనున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి అన్నారు. మధ్యాహ్నం 2:30కి నిర్వహించనున్న రోడ్ షోకు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి

- ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి



ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి, కూతురు నందికారెడ్డి

నారాయణపేట, నవంబర్ 22: ఈనెల 30న జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి, ఎమ్మెల్యే కూతురు నందికరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరించారు. నమూనా ఈవీఎం చూపుతూ ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసాపోరాదని, కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మళ్లి అధికారంలోకి వస్తే పేదలకు సన్నబియ్యం ఇస్తుందని, రైతు బీమా తరహాలో కేసీఆర్ బీమా అమలు చేయనుందన్నారు. పదేండ్లలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణం అద్భుతంగా అభివృద్ధి చెందిందన్నారు. ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధిని చూసి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. బంగారు తెలంగాణను నిర్మించుకోవాలన్నా, సంక్షేమ పాలన అందాలన్నా బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కౌన్సిలర్లు అమీరుద్దీన్, నారాయణమ్మ, రాజేశ్వరీ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, నవంబర్ 22: ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం దత్త బృందావన్ బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కేంద్రంలో నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలకు చెందిన ఓట్లను లెక్కించనున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూం పరిసరాల్లో బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. లెక్కింపు రోజు సెక్టోరియల్ వైజ్‌గా టేబుళ్లను ఏర్పాటు చేసి ఓట్లు లెక్కించాలన్నారు. అందరికి ఐడీ కార్డులు, ఆర్‌వోలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో రాంచందర్ పాల్గొన్నారు.

### ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

జిల్లాలోని ఓటర్లకు ఓటరు స్లిప్పుల పంపిణీ కొనసాగుతుందని, త్వరతగతిన పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు. బుధవారం డిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్‌వ్యాస్ నిర్వహించిన వీసీలో కలెక్టర్ శ్రీహర్ష పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలోని 2 నియోజకవర్గాల్లో బ్యాలెట్ యూనిట్లను వినియోగిస్తున్నామని, రెండవ బ్యాలెట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశామన్నారు. జిల్లాలో ఇంటి నుంచి ఓటు సేకరణ ప్రక్రియ ప్రారంభమయిందని, రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేశామని, పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నదం అవుతున్నామన్నారు. కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీసీలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని వైన్ షాపుల సీజ్

నారాయణపేట నవంబర్ 22 : నారాయణపేటలో ఎన్నికల నియమావళి పాటించని వైన్స్‌ను బుధవారం ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలు పాటించని నారాయణపేట సికే వైన్స్, మారెమ్మ వైన్స్ , మఖ్తల్ వైన్ షాపులను సీజ్ చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. వైన్స్ యజమానులు పరిమితికి మించి మద్యం అమ్మరాదని, అన్ని వైన్స్ దుకాణాదారులు నిబంధనలు పాటించాలని లేకుంటే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ కవిత తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- ఎమ్మెల్యే చిట్టెం సతీమణి సుచరితా రెడ్డి



చిట్టెం సుచరితారెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

మక్తల్ టౌన్, నవంబర్ 22: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటెయ్యాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సతీమణి రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు సుచరితా రెడ్డి అన్నారు. బుధవారం ఆమె మక్తల్ మండలం దాసర్‌దొడ్డి గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ 2005 నుంచి నియోజకవర్గ ప్రజలే నా కుటుంబ సభ్యులుగా భావించిన చిట్టెం రామ్మోహన్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మక్తల్ నియోజకవర్గం అనూహ్యరీతిలో అభివృద్ధి చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే నిండా మునిగిపోతారని అన్నారు.

### బీఆర్ఎస్ లో చేరిక

మక్తల్ మండలం దాసర్ దొడ్డి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే చిట్టెం సతీమణి సుచరితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ విజయానికి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి నాయకులు ఆశిరెడ్డి, వెంకట్ రాములు, రాజు, చిన్నదాసరి వెంకటేశ్ , మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు